# 19

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో మంచితనము

## (గలతీయులకు 5:22, 23)

మన "గృహము" లేదా "కుటుంబమును" గూర్చి వివరించవలసివస్తే మనము ఏ విశేషణమును కుటుంబమును గూర్చి వివరించడానికి ఉపయోగిస్తాము. "ముక్కలైన"? "ఇబ్బందికరమైన"? "కాలము చెల్లిన"? "క్రూరమైన"? "అసంతోషకరమైన"? అను మొదలగు మాటలను ఉపయోగిస్తామా? దేవుడు ఎలా గృహమును లేదా కుటుంబాన్ని గూర్చి వివరించాడు? ఆయన "మంచిది" అనే విశేషమును ఉపయోగించాడు. పురుషుడు లేదా నరుడు ఒంటరిగా ఉన్నప్పుడు "నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదని" చెప్పుచున్నాడు (ఆదికాండము 2:18ఎ). అప్పుడు దేవుడ నరునికి సాటియైన సహాయాన్ని కలిగియుండుట. పురుషుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు కాబట్టి ఆయనకు గృహములో సహజీవితంలోనుంచుట మంచిదని అనుకొనవచ్చును. తోడును మరియు సహాయమును అందించుటయే కుటుంబము యొక్క ముఖ్యమైన పని. గృహమనేది మంచిది!

అయితే ఆత్మ ఫలములలో ఆరవ లక్షణమును గృహమునకు అన్వయంచుటలో ఎటువంటి ఇబ్బంది కలిగియుండకూడదు. ఆ లక్షణమే "మంచితము." "ఆత్మఫలమేదనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, *మంచితనము*, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు" అని గలతీయులకు 5:22, 23 చెప్పుచున్నది (నొక్కి చెప్పింది నాది).

"ఆత్మ నివసించు" ఒక విజయవంతమైన గృహమును కట్టుకొనుటలో మంచితనము ఎట్లు సహకరించునో ఈ పాఠములో చర్చించుదాము.

### ఈ మంచితనమేమిటి?

మనము ప్రారంభించేముందు, మంచితనమనేది ఆత్మ ఫలములలో ఒక భాగమనే దానిని అర్థము చేసుకొనవలసినవారమైయున్నాము. మనలో పరిశుద్ధాత్ముడు నివసించుచున్నాడు కాబట్టి మన జీవితములలో మంచితనము కలదు. ఒకడు క్రైస్తవుడై పరిశుద్ధాత్ముడు ఆమెలోగాని, అతనిలో గాని నివసించునంతవరకు ఎవరుకూడ వాస్తవముగా మంచివారని లేదా – సాధ్యమైనంత మంచివారిగా ఉండుటకై ఆశించలేము. ఏది ఏమైనప్పటికి, మనము క్రైస్తవులమైనప్పుడు మనము ఎక్కడున్ననూ చివరికి గృహములో ఉన్ననూ "మంచితనము" మనలను చిత్రీకరించునట్లు ఆశించవలసినవారమై యున్నాము.

ఈ వాక్య భాగములో "మంచితనమునకై" పౌలు ఉపయోగించు గ్రీకు పద రూపము *agathos*. "మంచితనమనేది" నైతిక లక్షణమని W. E. Vine చెప్పాడు. "గుణములో లేక నిర్మాణంలో మంచిగా ఉండి, దాని ప్రతిఫలము ప్రయోజనకరంగా"[1] ఉండుటను ఈ

*agathos* అనే విశేషణము వివరించుచున్నదని అతడు చేర్చాడు.[2] "యితరులకు మంచి చేయుటలో వినయ మార్గములో మాత్రమేకాక, కఠినమైన నిశ్చలమైన లక్షణాలను కూడ కలిగియుండుటను" కూడ ఈ పదంలో చేర్చబడియుంది. ఈ పదము యితరుల పక్షమున చేయు దయగలకార్యమును సూచించుచున్నదని J. B. Lightfoot అన్నాడు.[3]

ఈ పదమును ఉపయోగించు రెండు వాక్య భాగములు ఈ పదమును మేలైన రీతిలో అర్థము చేసుకొనుటకు సహాయపడును. రోమీయులకు 15:14లో, "నా సహోదరులారా మీరు కేవలము మంచివారును, సమస్త జ్ఞాన సంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధిచెప్పు సమర్థులునైయున్నారని నామట్టకు నేనును మిమ్మును గూర్చి రూఢిగా నమ్ముచున్నాను" అని చెప్పుచున్నది. ఎఫెసీయులకు 5:9లో పౌలు "వెలుగు ఫలము సమస్త విధములైన మంచితనము, నీతి సత్యమను వాటిలో కనబడుచున్నది" అని వ్రాసాడు. తరువాత, మంచితనమనేది క్రైస్తవ జీవితంలో భాగమని మరియు ఇతరులకు ఆజ్ఞాపించగల లేదా హెచ్చరించగల సామర్థ్యమును మరియు జ్ఞానమును కలిగియుండుటలో సంబంధము కలిగియుండుట అని మనము చూసాము. దీనికి అదనముగా, ఇది నీతికిని మరియు సత్యమునకును సమాంతరమైనది. ఇది వెలుగులో ఉండుట లేదా దేవునితోను మరియు వాక్యములోను సహవాసమును కలిగియుండుట యొక్క ఫలము.

ఈ రకమైన మంచితనము క్రైస్తవుని జీవితమును లేదా క్రైస్తవ గృహమును వర్ణించును. అలాగుండినట్టయితే మంచితనమునకు ఫలితముగా ఏమి వచ్చును?

## గృహములోని ప్రజలపై మంచి తనము ఎట్లు ప్రభావమును చూపును

*ఆత్మ నివసించు గృహము మంచి చేయుచున్న మంచి ప్రజలతో నిర్మించబడి యుండును. దేవుడొక్కడే "సత్పురుషుడు"* అని యేసు చెప్పియున్నాడు కాబట్టి (మత్తయి 19:17ఎ; నొక్కి చెప్పింది నాది); మంచి ప్రజలను గూర్చి మాట్లాడుట కొంత వింతగా ఉండవచ్చు. అయినప్పటికి ఈ మంచి అనే పదం మనుష్యలకు కూడ ఉపయోగించబడింది. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 11:24ఎలో బర్నబా "సత్పురుషుడని" చెప్పబడింది. ఇది దేవుడు మాత్రమే ఖచ్చితముగా నూటికినూరు పాళ్ళు కలిగియున్న గుణం. అయినప్పటికి, కొంతవరకు మనము కూడ దీనిని పంచుకొనవచ్చును. ఈ విషయములో మనము దేవుని పోలినవారమైయుండవలసినవారమై యున్నాము (ఎఫెసీయులకు 5:1 చూడు).

ధనవంతుడును యౌవ్వనస్థుడైన ఆ అధికారి యేసును "సత్బోధకుడా" అని పిలుచుట మంచితనమంటే ఏమిటో మీకు కొంతవరకు తెలుపుచున్నది.[4] మంచివానిగా ఉండుటయంటే క్రీస్తువలెనుండుట. ఎలా? కనీసము ఈ మూడు విధానాలలో: (1) మంచివారిగా ఉండుట *పవిత్రంగా ఉండుట.* యేసు పాపము లేకుండాయుండెను (హెబ్రీయులకు 4:15). (2) మంచివారిగా నుండుటయంటే *మంచి చేయుట.* యేసు "మేలుచేయుచూ ముందుకు సాగెను" (అపొస్తలుల కార్యములు 10:38). "కాబట్టి మనకు సమయము దొరికినకొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరిన వారియెడలను మేలు చేయుదము" అని గలతీయులకు 6:10 చెప్పబడుచున్నది. (3) మంచిగా నుండుటయంటే *మంచిని మాట్లాడుట.* యేసు దేవుని యొద్దనుండి వచ్చిన బోధకునిగా గుర్తింపబడ్డాడు (యోహాను 3:2) అపొస్తలుల కార్యములు 11:24 ప్రకారము బర్నబా "సత్పురుషుడు." అతని మంచితనము సంఘమునకు

అనేక మేళ్ళను తెచ్చిబెట్టెను. తప్పిపోయిన వానికి మారు మనస్సు కలిగించి తిరిగి దేవుని - యొద్దకు తెచ్చుటకు ప్రయత్నించకుండ అతడు నశించిపోవునట్టు వదలిపెట్టినయెడల యేసు మంచివాడు అనే అర్థముతో ఒతడు "మంచివాడుగా" ఉండలేదు.

ఒక గృహము దానియొక్క మంచితనమును బట్టి ఎలా గుర్తించబడును? ఆత్మ నివసించు గృహములో మంచి తనమెట్లు అభివృద్ధి చెందును.

*మొదటిగా, గృహములోని పెద్దలు తప్పక పునరుజ్జీవింపచేయబడాలి.* మంచి తనము క్రైస్తవులను వర్ణించును.

*రెండవదిగా,* బోధించబడాలి. గృహములో పెద్దలు, పిల్లలు కూడ ఇతరులకు సహకారముగాను, మరియు దయగాను, తమకంటే ముందుగా యితరులను గూర్చి ఆలోచించుట మరియు స్వచ్ఛముగాను, నిర్దోషముగా నుండుటను గూర్చి బోధింపబడవలసిన అవసరముంది. ఇంకా, ఈ బోధ తప్పక క్రమశిక్షణలో అమలుపరచవలెను. దీనికి అదనముగా, బోధ అనేది మాటలలో ఆజ్ఞాపించుటకంటే కూడ అధికముగా ఉండవలెను, తల్లిదండ్రులు మాదిరి కనపరచుట ద్వారా బోధించవలసినవారైయున్నారు.

*మూడవదిగా, మంచితనమనేది ఒక ప్రధానమైనదిగా పరిగణించులాగున గృహములో తప్పక అలాంటి వాతావరణము ఉండవలెను.* మనము మన పిల్లలతో "స్కూలులో మంచి పిల్లవానిగా కనిపించుట; లేదా మంచిగా ఉండుట లేదా మంచి క్రీడాకారునిగా ఉండుట నీకు అసాధ్యం కావచ్చు, కానీ మీరు మంచి ప్రజలుగా ఉండగలరు" అని మన పిల్లలతో చెప్తుంటాము. మంచిని చేయుటను గూర్చి మనము మన పిల్లలతో మాట్లాడవలసిన అవసరముంది. ఇంటిలో ప్రతి రోజు చేయవలసిన పనులనుగూర్చి మాట్లాడుకొనేటప్పుడు మంచినే చేయుట అనేది ప్రాధానముగా నొక్కి చెప్పవలసినదైయున్నది. పిల్లల విషయంలో మంచితనమనేది ఎల్లప్పుడు ప్రోత్సహించబడాలి మరియు అప్పుడప్పుడు వారికి మంచి తనము విషయంలో వారికి బహుమతులను కూడా ఇవ్వాలి. మన పిల్లలు స్కూలులో ఏదైనా పనిలో మంచిగా సాధిస్తే మనము వారిని అభినందించి వారికి బహుమతులను ఇవ్వమా? అదేవిధముగా పెద్దలకు సహకరించుట మరియు ఇతరులకు మంచి పనుల చేసినందుకు వారికి కూడ అప్పుడప్పుడు బహుమతులు ఇవ్వాలి, అభినందించాలి.

### గృహమునకు వెలుపల ఉన్నవారిని మంచితనమెట్లు ప్రభావితము చేయును

*గృహములో నిజముగా మంచితనముండినట్టయితే, ఆ మంచితనము గృహమునుండి బయటికి ప్రవహించును.* అట్టి గృహము సంఘములోని ఇతరులకు, మరియు నిజానికి, వాస్తవానికి సామాన్య ప్రపంచానికి, దీవెనకరముగాను మరియు సహకారముగాను ఉండును.

మంచితనముతో నిండినప్పుడు గృహమెట్లు ఉండును? బైబిల్ అసంఖ్యాకమైన ఉదాహరణలను అందించుచున్నది.

### బైబిల్ ఉదాహరణలు

*ప్రిస్కిల్ల మరియు అకుల.* మంచితనమునుండి పొర్లి ప్రవహించు గృహము. అకుల ప్రిస్కిల్ల గృహమువలెనుయుండును. వారు పౌలు యొక్క తోటిపనివారు; వారు "వృత్తి సంబంధి

మిషనేరీలు." వారు తమ గృహములో కూడుతున్న సంఘమునకు మరియు యితరులకు (ప్రత్యేకించి, అపొల్లోకు [అపొస్తలుల కార్యములు 18:24–26]) బోధించిరి.

*1 తిమోతి 5:10లోని స్త్రీ.* మంచితనము సూచించు గృహము 1 తిమోతి 5:10లోని స్త్రీ గృహమును పోలియుండును. ఆమె "సత్క్రియలకు పేరుపొందిన విదవరాలు. పిల్లలను పెంచి, పరదేశులకు ఆతిథ్యమిచ్చు, పరిశుద్ధుల పాదములు కడిగి, ప్రతి సత్కార్యముచేయ బూనికొనినదైయుండెను."

*పెద్ద గృహము.* మంచితనమును ప్రదర్శించు గృహము ఆతిథ్యమిచ్చు పెద్దల గృహమువలె ఉండను (1 తిమోతి 3:2).

*ఫిలేమోను.* మంచితనమును పంచు గృహము ఫిలోమోను గృహమువలేనుండును. సంఘము అతని ఇంట కూడుకొనెను (2 వచనం). ఆయనవలన పరిశుద్ధుల హృదయములు విశ్రాంతి పొందెను (7 వచనం) మరియు అపొస్తలులకు బసచేయుటకు స్థలమును ఇచ్చినవాడుగా లెక్కించబడెను (22 వచనం).

*గాయు.* మంచితనముచే గుర్తించబడిన గృహము సహోదరులకు సేవచేసి ప్రత్యేకముగా అతిథులకును, వారని తిరిగి వారి పనికి పంపిన వారైన గాయు గృహమును పోలియుండును (3 యోహాను 5–8).

*అబ్రాహాము.* మంచితనముచే అలంకరింపబడిన గృహములో అతిథులకు ఆతిథ్యమిచ్చిన అబ్రాహాము గృహమువలె నుండును (ఆదికాండము 18:1–8; హెబ్రీయులకు 13:2తో పోల్చు).

**సమకాలీన ఉదాహరణలు**

ఈ లక్షణమును మరింత గుర్తింపదగినదిగా చేయుటకు కొన్ని "వాస్తవ–జీవిత" ఉదాహరణలను పరిగణలోనికి తీసుకొందాము రండి:

*దేవుని కొరకు నీ గృహమును ఉపయోగించు.* అబద్ధపు మతాల విశ్వాసానికి మార్పు చెందిన ఒక కుటుంబాన్ని నేను కలిసాను, ఆ ఇంటి యజమాని తాను నమ్మిన మతానికి ఎంత ఆతురత కలిగి ఉన్నాడంటే, ఆయన తన ఇంటిలో బైబిల్ పఠనానికి మరియు ప్రార్థనకు ఒక ప్రత్యేక గదిని నిర్ణయించుకున్నారు. ఒక క్రైస్తవ కుటుంబము తన ఇంటిపై "ప్రవచన కర్తలకును" – వారి ఇంటిని దర్శించే వారికొరకు ప్రత్యేకముగా సువార్తికులు ఉండటానికి ఒక గదిని నిర్మించవచ్చు.

*వృత్తిరీత్యా సువార్తికునిగా సేవచేయుట.* ఆస్ట్రేలియాకు వెళ్ళి సువార్త పనిచేయటానికి తమకు తాము సహకరించుచున్న ఒక కుటుంబమును గూర్చి నేను ఎరుగుదును. ఆ మనుష్యుడు తనలో ఇంకా అదనముగా ప్రజలను సంఘమునకు తెచ్చుటకు తమ కుటుంబానికిని ఒక వాహనాన్ని కొన్నాడు. సంఘములోని ప్రతివారు తినడానికి వీలుపడులాగున ఆయన తన కుటుంబనికి కావలసిన దానికంటే పెద్దదైన తోటను నాటించెను. యింకొక కుటంబము, అనగా ఆస్ట్రేలియాకు చెందిన కుటుంబము – సంఘమును స్థాపించుటకు సంఘములు లేని చోటైన క్వీన్స్‌లాండ్‌కు వెళ్ళింది. ఆ తండ్రి తనకుతాను సహాయము చేసుకొని, సంఘము యొక్క ఖర్చుకూడ భరించాడు. మరియు కుటుంబ సభ్యులు తమ యింటిలోని కారును నిలిపే గదిని ఒక చిన్న "సంఘం కూడుకొను" గదిగా మార్చిరి (బాప్తిస్మము తొట్టితో కలిసి).

*ఉపకారము చేయుటను ఆచరించుట.* మిచిగన్ ప్రాంతము డెట్రాయిట్‌లో ఒక కుటుంబమువారు తెలుసు. వారు సంవత్సరము ప్రత్యేక సమయాలలో (వారికి వారుగా ఒక సంఘ కార్యక్రమముగా కాక) పేద ప్రజలకు, ఒంటరిగా ఉండువారికి ఇచ్చుటకు బుట్టల తయారు చేసి పంచిపెట్టే అలవాటు కలిగియుండిరి. వారు తమ పిల్లలను కూడ ఈ పనిలో భాగస్తులుగ చేసిరి. అనేక కుటుంబాలు అనేక ఉపకార కార్యక్రమాలలో తమ పిల్లలను నిమగ్నము చేయవచ్చు. ఉదాహరణ తల్లిదండ్రులు పెద్దలను, రోగులను దర్శించడానికి వెళ్ళినప్పుడు తమ పిల్లలను కూడ తమతో తీసుకెళ్ళవచ్చు.

*అతిథ్యమిచ్చుట.* కొన్ని కుటుంబాలు పండుగలకు లేదా కటుంబములు కలుసుకొన్నప్పుడు, కుటుంబము లేనివారిని కుటుంబము యొక్క అనుభూతి పొందునట్లు వారిని ఆహ్వానిస్తుంటారు. నేను ఎదుగుతున్న సమయాలలో సంఘములో కొంతమంది స్త్రీలు ఉండేవారు. సంఘమునకు వచ్చిన సందర్శకులు వారితోపాటు ఆదివారము సాయంత్రము భోజనము చేయునట్లుగా ఆహ్వానించుటకు ఎప్పుడు కూడా వారికి సరిపడు దానికంటే ఎక్కువ భోజనాన్ని తయారు చేసేవారు. ఎవరు కూడ దీనికి ఆహ్వానించబడకుండ" వెళ్ళిపోరు. చివరికి ఎవరైన భోజన సమయాలలో వారిని చూటానికి వస్తే వారికొరకు టేబుల్ పై ఎల్లప్పుడు ఒక అదనపు స్థలము ఉండేదన్నట్లుగా కూడ చదివినట్లు నాకు గుర్తు. మరికొందరు ఇలాగే చేస్తుండేవారు. లేదా వారు సందర్శకులకు లేదా అతిథులకు కూడ *భోజనమును పంచుకొనుటకు తమతోపాటు తీసుకు వెళ్తారు.*

*పిల్లలను సంరక్షించుట.* కొన్ని కుటుంబాలు అనాథ పిల్లలను దత్తతకుగాని లేదా సంరక్షకులగా తమ ఇంటిలోకి తీసుకుంటారు. అలా చేస్తూ వారు తమ ఇంటిని మంచి పనుల కొరకు ఉపయోగిస్తుంటారు.

*సంఘకూడికలకు ఆతిథ్యమిచ్చుట.* ప్రపంచములోని కొన్ని దేశాలలో సంఘములు గృహములలో కూడుకుంటాయి. కొన్ని సంవత్సరాలుగా వారాంతములో బయటికి వెళ్ళిన కుటుంబమును నేను ఎరుగుదును. సంఘము వారి ఇంటిలో కూడుకొనుచున్నది. కాబట్టి వారు ఆదివారమున ఇంటిని విడిచి వెళ్ళుటకు ఇష్టపడరు.

*బోధించుట, ప్రసంగించుట, సువార్త పరిచర్య చేయుట.* చాలా కుటుంబాలు సువార్త ప్రకటించే పనిని ప్రాముఖ్యమైనదిగా చేసుకొన్న కుటుంబ సభ్యులు సువార్తికులకు ఉత్తరాలు వ్రాస్తూ, లేదా వారికి డబ్బును పంచిపెడుతూ వర్ల్డ్ బైబిల్ స్కూల్లో వారి పనిలో పాలుపంచుకొనుచూ వారికి సహాయపడుతుంటారు. కుటుంబాలుగా కొంతమంది వారి గృహాలలో "కుటీరాల కూడికలు" ఏర్పాటుచేయుట. బోధించడానికి వెళ్ళినప్పుడు వారి పిల్లలను వారితో కూడ తీసుకునివెళ్ళుట. ఇతర దేశాలకు, అలాగే దగ్గర ప్రాంతాలకు వారి పిల్లలను వారితో మరలా మరలా తీసికొని వెళ్ళుట ద్వారా వ్యక్తిగత పనులలో వారు వారిని ప్రోత్సహించిరి. ఇతర కుటుంబాలు బైబిల్ పాఠాలను బోధించుటలో తమ పిల్లలను పాల్గొనేలా చేసిరి.

**మన గృహమును దేవుని కొరకు ఉపయోగించుటలోని అవరోధాలు**

చెప్పిన ఉదాహరణలలోని ప్రజలు చేసిన పనులను చేయకుండా మన కుటుంబాలను, మనలను ఆటంకపరచునవి ఏవి? దాదాపు మూడు విషయాలు మనము అటువంటి వాటిలో

పాలుపంచుకొనకుండా మనలను నిరోధిస్తుంటాయి.

*కుటుంబమును గూర్చిన పరిజ్ఞానం లేకుండుట.* ఇది బహుశ మనము మన "కుటుంబమును" గూర్చిన జ్ఞానమును కోల్పోవుటవంటిదై యుండవచ్చు. మనము ఎప్పుడూ కలిసి భోజనము చేయకుండినను, లేదా ఏది కూడా కలసి చేయకుండినప్పుడు మనము ఒక కుంటుంబముగా అనే భావన ఎట్లు కలుగును? సంఘము ఒక కుటుంబముగా ఉండవలసినదైయుంది; మనము ఇతరుల వద్దకు వేరే సంఘములోని వారికి సమాజములోనివారికి మరియు ప్రపంచములోని అందరికి మేలైనది చేయుటయే మనకు మన జీవిత లక్ష్యముగా కలిగియున్నాము.

*స్వయం కేంద్రితము.* మన స్వయం కేంద్రిత తత్వము కుటుంబమును "మంచిని" ప్రకాశింపచేయు కేంద్రముగా ఉండకుండునట్లు చేయును. మనము మన గూర్చి – మన ఆరోగ్యమును గూర్చి, మన పిల్లలను గురించి, మన సమస్యలను, మన బిల్లులు, మరియు మన బాహ్య సంబంధమైన లక్షణాలను గూర్చి ఆలోచించినట్టయితే అప్పుడు ఇతరులకు సహాయము చేయుటలో – మనము మన సమయాన్ని లేక ప్రయాసను పెట్టుబడిగా పెట్ట లేము.

*చాలా బలహీనమైన ప్రాధాన్యతలు.* తప్పుడు ప్రాధాన్యతలు, కుటుంబముగా, మనలను యితరులకు సహాయము చేయకుండునట్లు అమ్మివేయును. అనవసరమైన విషయాలకు ప్రాధాన్యతనిచ్చుటవలన నేడు అనేక క్రైస్తవ కుటుంబాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. మన ఇతర విషయాలు అనగా – వ్యాపారము, డబ్బు, ఆరోగ్యము, చదువు, క్రీడలు, ఆస్తులు, ప్రాపంచిక విషయాలలో లక్ష్యాలను సాధించుట, అందము – జనాకర్షణ లేదా విందులు మొదలగు వాటిని గూర్చిన ఆలోచనలను మంచిగా ఉండుట కంటే మరియు మంచి చేయుట కంటే కూడ ప్రాముఖ్యమైనదిగా ఉండనియ్యకండి. మనము మంచితనము యొక్క ఫలములు ఫలించాలని ఆశకలిగియున్నా మరియు మంచితనముచే నిర్వచించబడియు, గృహమును నిజముగా ఆత్మ నివసించు గృహముగా ఉండాలంటే మన కుటుంబములో మనము క్రైస్తవ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన వారమైయున్నాము.

## ముగింపు

James O. Baird[5] అనువాడు ఒకసారి ఒక సంఘమును దర్శించి అక్కడ బోధించిన సందర్భాన్ని వివరించుచున్నాడు ఆ సంఘు మరియు దాని యొక్క కార్యక్రమములను బట్టి ఆయన ఎంతగానో ఆకర్షితుడయ్యాడు.

ఆ సంఘములో ఒకరికొకరకు కలిగిన ప్రేమ చాలా స్పష్టముగా కనబడుచున్నది. మరియు ఆ సంఘముకొరకైన వారి యొక్క ఆతురత చాలా స్పష్టముగా కనిపిస్తుందని ఆయన చెప్పాడు. ఆ సంఘములోని పెద్దలలోని ప్రతివారు పాల్గొనులాగున ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాడు మరియు ఆ సంఘము ఆ సమాజమునకు మరియు చుట్టు ప్రక్కల ఉన్న దేశాలలో వ్యాపించుచుండెను. ఫలితముగా సంఘము అభివృద్ధి చెందెను. ఆ సంఘములో ఆదివారము తాను కనుగొనిన కుటుంబాల యొక్క యోగ్యత, సంఖ్యనుబట్టి ఆయన మనస్సు చెప్పాడు.

ఆరాధన తరువాత ఆయన ఒక మంచి కుటుంబానికి భోజనానికి వెళ్ళాడు. ఈ

ప్రజలు ఆయన ఉదయం చూసిన దానిని నిరూపించారు. ఆ కుటుంబములో క్రైస్తవులైన తల్లిదండ్రులున్నారు అదే విధముగా క్రైస్తవులైన యౌవ్వనులున్నారు.

ఆ మధ్యాహ్నము ఆయన కుటుంబాన్ని గమనించిన దానిని బట్టి ఆయన మనస్సులోనికి వచ్చిన మొదటి ఆలోచన యేదనగా మంచి సంఘాలు మంచి గృహాలను ఏర్పరుస్తాయి. తరువాత రోజులు గడుస్తున్న కొలది, ఆ కుటుంబములుగా ఎర్పడిన ప్రజలు మంచితనమును బట్టి ఆయన ఇంకా మరింతగా ప్రభావితుడైయ్యాడు. మరియు ఆయన మనస్సులో మరొక ఆలోచన వచ్చినట్లుగా ఆయన చెప్పాడు, అదేమనగా: "మంచి గృహాలు మంచి సంఘాలను ఏర్పరుస్తాయి. ఈ రెండింటి మధ్య భేదములేదని; రెండు కూడా వాస్తవాలు. మంచి సంఘాలు మంచి కుటుంబాలు ఏర్పడటానికి సహాయపడతాయి. మరియు మంచి కుటుంబాలు, మంచి సంఘాలు ఏర్పడటానికి సహాయపడతాయి" అని ఆయన అన్నాడు. ఆయన చెప్పినది సత్యమే! సంఘాలకు మనము చేయగల మేలేమనగా మన గృహాలు మేలైనవిగా ఉంచుకొనుట, అనగా మంచి క్రైస్తవులుగా నుండుట.

ఎలా మన గృహాలు నిర్వచించబడుతున్నాయి? అది "ఆధునిక గృహమా," లేదా బహుశ "అలంకరించబడిన గృహము," లేదా దర్శించువారు దాన్ని "ఎప్పుడు తీరికలేకుండా ఉండే గృహములై" లేదా "సంతోషమైన గృహమని" అంటున్నారా? అన్నింటికంటే ప్రాముఖ్యముగా, అది "మంచి గృహమా"? "మీ గృహమును మంచితనము" గూర్చి వివరించుచున్నదా?

---

సూచనలు

[1]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 273-74. [2]అదేవిధముగా, 274; "ఒక మనుష్యుడు తన మంచితనముకొరకు తన ఆసక్తిని, గద్దించుటలో సరిదిద్దుటలో, దండించుట, ప్రదర్శించవచ్చు" (Richard C. Trench, *Synonyms of the New Testament* [London: N.p., 1880; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing House Co., 1953], 234. [3]J. B. Lightfoot, *The Epistle of St. Paul to the Galatians* (Dublin: Trinity College, 1865; reprint, Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1968), 213. Lightfoot "సహనము," "కలుగచేసుకొనకుండుటగా" "దయాళుత్వము" "తటస్థముగా," "మంచితనమును" "చైతన్యవంతమైనదిగా" సూచించాడు. దయాళుత్వమనగా పీడనముగా, కీర్తిగాను, ఇతర మాటలో వ్రాసాడు. "మంచితనమనేది క్రియలలో దయాళుత్వము." [4]యోహాను 7:12 కూడ చూడు: "ఆయన మంచివాడు." [5]James O. Baird, presentation at the Blacktown church of Christ, Sydney, Australia, in the 1970s. Baird was chancellor (former president) of Oklahoma Christian University.